# ఓయూ లో ఏబీవీపీ అధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు..

**తెలంగాణ వీణ/ఓయూ:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉస్మానియా యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా క్షేత్ర సంఘటన మంత్రి శివకుమార్ జి, హైదరాబాద్ మహానగరా ప్రముఖ్ డాక్టర్ రామకృష్ణ , విద్యార్థి పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు



# ఘనంగా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు...

**తెలంగాణ వీణ/తార్నాక:**

సామాజిక సమరసత వేదిక మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో లాలాపేట నగర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు గారు. ముఖ్య అతిథిగా ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఆర్ఎస్ఎస్ హైదరాబాద్ సంఘ చాలకులు మాట్లాడుతూ అంబేద్కర్ గారు ఎన్నో అవమానాలు జరిగిన తట్టుకోని వారి కులానికి మరియు దేశానికి రాజ్యాంగ నిర్మాత గా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మంచి పేరును తెచ్చారు, నాయకుడు గా దేశం గర్వించేలే గుర్తింపు తెచ్చుకున్నరు అని చెప్పారు తెలంగాణా ధర్మ జాగారనా సమితి నుండి శ్రీనివాస్ గారు పాల్గొన్నారు

మల్కాజిగిరి జిల్లా కో కన్వీనర్ రఘు, పంచాముఖి ప్రసాద్, భారత్, కిరణ్ గౌడ్, నరసింహ రెడ్డి, వినోద్, శివ, నరసింహ, రామారావు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బీహార్ అంబేద్కర్ అందరివాడు

**తెలంగాణ వీణ /చేగుంట**

చేగుంట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన మాల సంఘ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు,ఉపాధ్యాయ సంఘ నాయకులు. వివిధ పార్టీల నాయకులు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని, రాజ్యాంగ రచనలో, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపనలో, అనగారిన వర్గాల అభివృద్ధి లో కీలక పాత్ర వహించాడని, గొప్ప ప్రజాస్వామ్యవాదని, కుల, మత, భాష ఆధారంగా విభజన ఉండరాదని, ఆర్య ద్రవిడ విభజన వలన ప్రయోజనం పొందే సమయంలో ఆర్య దండయాత్ర సిద్ధాంతాన్ని వ్యతిరేకించాడని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో నరేష్, మాల సంఘ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు



# డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం.

## సామాజిక న్యాయమైన రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారానే ఫలాలు అందరికీ అందుతాయి

### బిబిడి.బి.ఎస్.ఏ, ఎం.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘాలు.

**తెలంగాణ వీణ/ఓయూ:**

రాజ్యాంగ నిర్మాత డా.బాబసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ లో దళిత బహుజన స్టూడెంట్ అసోసియేషన్ మరియు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇఫ్లూ యూనివర్సిటీ ప్రొఫెసర్ పంతకాల శ్రీనివాస్ గారు, అసిస్టెంట్ ప్రొఫెసర్ మహేష్ గార్లు మాట్లాడుతూ... బాబాసాహెబ్ వారసత్వాన్ని కొనసాగించడం అంటే ఓటు చైతన్యం చేయడం తద్వారా రాజ్యాధికారాన్ని సాధించడం అని చెప్పారు. ఈ సందర్భంగా డి.బి.ఎస్.ఏ స్టేట్ కోఆర్డినేటర్ జంగిలి దర్శన్ మాట్లాడుతూ... అంబేద్కర్ అందరివాడు సబ్బండ వర్గాల గొంతుక ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక, భారత రాజ్యాంగ రూపకర్త, విద్యా,వైద్యం, ఆరోగ్యం, రాజ్యాధికారం అన్ని రంగాలలో పునాది రాయి వేసిన మహనీయుడు భారతదేశ అభివృద్ధికి నిలువుటద్దమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే మనందరి అంతిమ లక్ష్యమని పేర్కొన్నాడు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ మాట్లాడుతూ...పద్మశ్రీ కృష్ణ మాదిగ అలుపెరగని మూడు దశాబ్దాల పోరాటాల ఫలితంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని ఇది ముమ్మాటికి బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన స్ఫూర్తి ద్వారా రాజ్యాంగ ఫలాలు దళితుల్లోని ప్రతి కులానికి అందాలనే మందకృష్ణ మాదిగ గారు ఉద్యమించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ఎం.ఎస్.ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ ,టి.ఎస్.పి.జాక్ వ్యవస్థాపక అధ్యక్షుడు




వలిగొండ నర్సింహ,డి.బి.ఎస్.ఏ స్టేట్ స్పోక్స్ పర్సన్ కాసర్ల మధుసూదన్, ఎం.ఎస్.ఎఫ్ జాతీయ కార్యదర్శి డా.పల్లెర్ల సుధాకర్ మాదిగ రాష్ట్ర నాయకులు వీరపాకుల పరశురాం, ఎస్.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు మొగిలి పాక నవీన్, ఎస్.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వేదాంత్ మౌర్య,టి.పి.సి.సి లీగల్ సేల్ కన్వీనర్ రవితేజ గౌడ్,డి.బి.ఎస్.ఏ వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ ప్రశాంత్ చిన్నా, ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ,ఆదివాసీ విద్యార్థి సంగం అన్సర్, డి.బి.ఎస్.ఏ నాయకులు కాటూరి సురేష్ , శ్యామ్, మహిపాల్, సైదులు,ప్రభు,జే.వీ.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ, మరియు సందీప్ కుమార్, నరేష్,రాము, అనిల్, హరికాంత్, పవన్,సదానంద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ ప్రధాన లైబ్రరీ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్, జ్యోతిబాపూలే విగ్రహాలు ఏర్పాటు చేయాలి..

## ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి..

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఉస్మానియా యూనివర్సిటీలోని ప్రధాన లైబ్రరీ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్, జ్యోతిబాపూలే విగ్రహాలు ఏర్పాటు చేయాలని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఓయూ అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు అంబెడ్కర్ 134వ జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ అంబేద్కర్ జ్యోతిబాపూలే రీసెర్చ్ సెంటర్ పైన విద్యార్థులకు ఫెలోషిప్ లు ఇవ్వాలని కోరారు. ఉస్మానియా యూనివర్సిటీలో చదివే పిజి, పిహెచ్డి విద్యార్థులకు ఉచిత మెస్ సౌకర్యం కల్పించాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో అందరూ పాల్గొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఈ సందర్భంగా విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాపారావు,దరువు రమేష్, రాజేందర్, ప్రకాష్ ,నేరెళ్ల చరణ్, బొడ్డు అరుణ్ కుమార్, బానోతు ఉమేష్, భానోత్ నవీన్, అజిత్, పరమేష్, మోహన్, నందీశ్వర్ హరీష్ రాజు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





# ఓయూ లో ఘనంగా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు..

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఉస్మానియా యూనివర్సిటీ:ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో ఘనంగా నివాళులు అర్పించిన గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్ ఈ కార్యక్రమంలో కొండ గణేష్, గోలి శివ కుమార్, దర్శనం వేణు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సంఘాల జేఏసీ డివిజన్ కన్వీనర్ గా తిప్పరి రాజబాబు

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

బి.సి.ల సంక్షేమం కోసం కృషిచేస్తున్న బి.సి. సంఘాల జె.ఎ.సి. సంస్థను విస్తరింపజేసే దిశలో భాగంగాడివిజన్ కన్వీనర్ గాతిప్పిరి రాజబాబు ను నియమిస్తూ బీసీ జేఏసీ సలహాదారులు నల్ల రాధాకృష్ణ ఉత్తర్వు జారి చేశారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఈయన ఆధ్వర్యంలో త్వరలోనే తన పరిధిలోకి వచ్చే అన్ని కమిటీలను ఏర్పాటు చేసి కార్యాలయానికి పంపించాలని చెప్పారు.సామాజిక పరివర్తన ఉద్యమ మార్గ దర్శకులు అయినటువంటి మహాత్మ జ్యోతిరావు పులే ఆశయాలకనుగుణంగా పనిచేయాలని వారియొక్క సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకపోవాలని సూచించారు.






# అంబేద్కర్ ఆశయాలను అందరూ పాటించాలి...

## టీ టీ డి పి జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరత్

**తెలంగాణ వీణ / బోడుప్పల్**

బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్బంగా అంబర్ పేట్ మరియు కాచి గూడా లో బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి జె దశరథ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను అందరూ పాటించాలని అదేవిదంగా తెలుగుదేశం పార్టీ తరపున 1990 లో భారత రత్న ఇవ్వాలని పోరాడిందని అయన గుర్తు చేశారు కులామతాలకు అతితంగా నివాళులు అర్పించాలని అయన అన్నారు. రాజ్యాంగ కర్త గా అంబేద్కర్ ను అభివర్ణించారు. ఈ కార్యక్రమం లొ నాయకులు నైషధం సత్యనారాయణ మూర్తి బస్తీ అధ్యక్షుడు రవి ఇతర నేతలు పాల్గొన్నార







# అంబేద్కర్ గొప్ప దార్శనికుడు.... బండ చంద్రారెడ్డి

**తెలంగాణ వీణ/తార్నాక:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప దార్శనికుడని బిజెపి రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి అన్నారు. సోమవారం తార్నాక చింతల్ బస్తిలో అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన 135వ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి, అందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ దూర దృష్టితో ప్రపంచంలోనే పటిష్టమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించారని కొనియాడారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి రిజర్వేషన్లను కల్పించారని పేర్కొన్నారు. ఆ రిజర్వేషన్లను ఉపయోగించుకొని దళిత బహుజనులు అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం నాయకులు లక్ష్మణ్, రాజు చిన్న, హరిబాబు, కరుణాకర్, మనోహర్, అమీర్ పాషా బాయ్, ప్రసన్న తదితరులున్నారు.



# డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జై భీమ్ ఘన నివాళి...

## బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు...

**తెలంగాణ వీణ/నాచారం:**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్.బడుగు బలహీనులకు రాజ్యాంగమై రక్షణనిచ్చిన దేశప్రజల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత, భారత దేశ భాగ్య విధాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా నాచారం డివిజన్ లో నిర్వహించిన పలు వేడుకలలో పాల్గొని నివాళులు అర్పించారు.




# ఘనంగా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు...

## నివాళులర్పించిన..బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్..

**తెలంగాణ వీణ/నాచారం:**

ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.బి ఈసందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ అంబేద్కర్ దళిత, బహుజన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పోరాటం చేశారని అంటరానితనం కుల వివక్షులపై అలుపెరుగని పోరు చేసిన గొప్ప మహనీయుడు ప్రపంచంలోనే అత్యధిక పుస్తకాలు చదివిన మేధావి అని గొప్ప విజ్ఞానం కలిగిన న్యాయకోవిదులు అంబేద్కర్ ఆ మహనీయుడి జన్మదిన సందర్భంగా వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు నవీన్ కుమార్, మల్కా ప్రకాష్, రవి నాయక్, వై సత్యనారాయణ రావు, మోహన్ రెడ్డి, చంద్రమౌళి, గోపి, శ్రీధర్ రెడ్డి, మంజులవాని, రాఘవేంద్ర నగర్ లో సంజయ్ అన్న, రాంబాబు, అశోక్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ యాదవ్, దేవులపల్లి యాదగిరి, తదితరులు. నాచారం అంబేద్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కూడా పాల్గొనడం జరిగింది..




# డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు..

## హరి ప్రసాద్ ఎబివిపి..

**తెలంగాణ వీణ/ఓయూ:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక కులానికి వర్గానికి సొంతం కాదు అందరివాడు అంబేద్కర్కులం పునాదుల పైన ఒక నీతిని గాని జాతిని గాని నిర్మించలేము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి శు భాకాంక్షలు హరి ప్రసాద్ ఎబివిపివిద్యానగర్ జిల్లా కన్వీనర్స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ ఉస్మానియా యూనివర్సిటీ



# సికింద్రాబాద్ నియోజకవర్గంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న టిడిపి ఇన్చార్జి వల్లారపు శ్రీనివాస్ కుమార్

**తెలంగాణ వీణ, హైదరాబాద్..**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ అన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గము సీతాఫల్ మండిలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ. భారత రాజ్యాంగం వల్లే బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయని అన్నారు.ఆ మహనీయుడు రాసిన రాజ్యాంగం వల్లనే దేశంలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తున్నాయని, ప్రజలు సుఖ శాంతులతో జీవిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంగం అధ్యకుడు శేఖర్, తెదేపా సీనియర్ నాయకురాలు శేషిరేఖ, సీనియర్ తెదేపా నాయకులు పరిటాల విజయ్ కుమార్, శంకర్ ముదిరాజ్, చిరంజీవి రాజు, వెంకటస్వామి, మురళి క్రిష్ణ, చందర్ ముదిరాజ్, చంద్రమోహన్, టెంట్ హౌస్ శంకర్, సాయి, నటరాజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జై భీమ్ ఘన నివాళి...బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు...తెలంగాణ వీణ/నాచారం:డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్.బడుగు బలహీనులకు రాజ్యాంగమై రక్షణనిచ్చిన దేశప్రజల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత, భారత దేశ భాగ్య విధాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా నాచారం డివిజన్ లో నిర్వహించిన పలు వేడుకలలో పాల్గొని నివాళులు అర్పించారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీనియర్ నాయకులు సాయిబాబా

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ శాంతినగర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగులూరి సాయిబాబా పాల్గొన్నారు. అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. మహేందర్, ప్రధాన కార్యదర్శి గడ్డం గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఏ.ఆర్ యాదగిరి, సి. సత్యనారాయణ, ఎస్ సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు జి. శ్రీనివాస్ రావు, ఆర్. సురేందర్, బి. మధు, సంయుక్త కార్యదర్శులుగా బి.ఎమ్. ప్రభాకర్, బి. కృష్ణకుమార్, పి. వెంకట్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు జి. శ్రీహరి, ఎస్. మురళి కృష్ణ, ఏ. ఆర్ శంకర్,జి. ప్రదీప్ కుమార్ టి కిరణ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



# పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో విజయవంతంగా 2K సైక్లోథాన్..

**తెలంగాణ వీణ హైదరాబాద్ ....**

పర్యావరణ స్పృహ, ప్రపంచ సామరస్యాన్ని ప్రోత్సహించడానికి ప్రపంచ భూమి దినోత్సవ సందర్భంగా బాచుపల్లిలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో 2%ఖ% సైక్లోథాన్ ఘనంగా జరిగింది. ప్రపంచ భూమి దినోత్సవం సందర్భంగా (ఏప్రిల్ 22) స్కూల్ చైర్మన్ మల్క కొమరయ్య, మల్క పల్లవి, డైరెక్టర్ సుశీల్ కుమార్ నాయకత్వంలో 2%ఖ% సైక్లోథాన్ను జరిగింది.భవిష్యత్ తరాలకు భూమి స్వచ్ఛతను పెంపొందించడానికి విద్యార్థుల నేతృత్వంలోని ప్రపంచ ఉద్యమం అయిన గ్లో పీస్ ప్రాజెక్ట్ ను స్కూల్ యాజమాన్యం ప్రోత్సహిస్తోందన్నారు.'గ్రీన్ ఎర్త్ – పీస్ఫుల్ వరల్డ్' పై స్కూల్ బలమైన నమ్మకాన్ని సైక్లోథాన్ ప్రతిబింబిస్తుంది. ప్రిన్సిపాల్ అనురాధ హృదయపూర్వక స్వాగతంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ, శాంతి గురించి అవగాహన కల్పించడం హైలైట్ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా సైక్లింగ్ చేశారు. పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ శాంతిని సమర్థించే నినాదాలతో కూడిన ప్లకార్డులను పట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్జాతీయ కబడ్డీ ఆటగాడు ప్రేమ్ రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల పాఠ్యాంశాల్లో క్రీడలను సమగ్రపరిచే ప్రాముఖ్యతపై ఆయన ప్రసంగించారు. సైకిల్ హబ్, సైకిల్ వరల్డ్ యజమానులు సురేష్, కామేశ్వరి, తాన్షి హాస్పిటాలిటీ సర్వీసెస్ యజమాని విజయ్ కుమార్ కు యాజమాన్యం కృత్ఞతలు తెలిపింది.









# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుక

**తెలంగాణ వీణ/చేగుంట**

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా సోమవారం నాడు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాలు, వివిధ పార్టీ ల అధ్యక్షులు,వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండలంలోని చేగుంట పట్టణ కేంద్రం లో, చందాయిపెట్, పెద్దశివనూర్, వడియారం,బోనాల, ఇబ్రహీంపూర్, పొలం పల్లి,గ్రామలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ సంఘ నాయకులు మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ కొనియాడారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వరుస సెలవులతో తిరుమల కిటకిట

## భారీగా తరలివచ్చిన భక్తులు

**తిరుమల,ఏప్రిల్14(తెలంగాణ వీణ):**

కలియుగ వైకుంఠంతిరుమల భక్తజన సంద్రంగా మారింది.. కొండంతా భక్తజనంతో నిండిపోయింది. వరుస సెలవులు కావడం.. పైగా సోమవారం తమిళ నూతన సంవత్సరం కావడంతో భక్తజనం తిరుమలకు పోటెత్తారు. దీంతో సర్వదర్శనానికి 20 గంటల సమయం పడుతోంది. అన్ని కంపార్ట్ మెంట్లు నిండి బయట ఆ-ుఎఅ వరకు క్యూలైన్లలో వేచి ఉన్నారు భక్తులు.–టైమ్ స్లాట్ దర్శనానికి 6 గంటలు, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సుమారు 5 గంటల సమయం పడుతోందని సమాచారం. ఇదిలా ఉండగా.. ఆదివారం తిరుమల శ్రీవారిని 79వేల100 మంది భక్తులు దర్శించుకోగా.. 32,791 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారని తెలుస్తోంది. ఆదివారానికి గాను శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.52 కోట్ల వచ్చినట్లు– తెలిపారు టీటీడీ అధికారులు. భక్తుల రద్దీ పెరిగిన క్రమంలో తగిన ఏర్పాట్లు– చేశారు అధికారులు.

